# నో వేకన్సీ

'శివరాజు'



అన్ని పనుల్నూ పూర్తిచేసేసినప్పటికీ, పెళ్ళికెదిగిన ఆడపిల్ల ఉద్యోగానికెదిగిన మొగపిల్లడు ఖాళీగా కూర్చుంటే ఏదోలాగ వుంటుంది ఇంట్లో వాళ్ళకి

అప్పుడే కూరలసంచి వంటింట్లో గుమ్మరించినంచి మడతపెడుతున్న తమ్ముణ్ణిచూసి—

"అన్నట్టొరే శంకర్రావివాళ ఆ యింటి సంగతి కనుక్కొంటానన్నాడు వాడు వీధిలోకి బయలుదేరి పోయేలోగా అడిగొచ్చి" అన్నాడు అన్నయ్య

తమ్ముడు తల వూపాడు

తమ్ముడిపేరు నర్సింమూర్తి

అతను గుమ్మందాటిన అయిదు నిమిషాల క్కాని సూపర్ బజార్‌లో డాల్డా వచ్చిందో లేదో కనుక్కొని రమ్మనాలని గుర్తుకురాలేదు మూర్తి తల్లికి సూపర్ బజారు శంకర్రావింటికి వెళ్ళే తోవలో వుంది

శంకర్రావింటికి వెళ్ళే తోవలో పూర్ణా మార్కెట్టుకూడా వుంది అక్కడ జనం నేల ఈనినట్టున్నారు ఎవరు వస్తున్నారో ఎవరు పోతున్నారో కూడా తెలియనంత గజిబిజిగా కిక్కిరిసి వున్నారు ఇసుక వేస్తే రాలుతుందేమో కాని బస్సులుపోవడానికి పిసరంతైనా ఖాళీలేదు జున్ను ముక్కని కోసుకుపోతున్న కత్తిలాగ ఆ జనాన్ని కోసుకొంటూ రాసుకొంటూ పోతున్నాయి బస్సులు

"హే ట్రాఫ్ టు దీజ్ డ్రైవర్స్" అనుకొన్నాడు మూర్తి.

' అది పునాదితాయి వేసిన నాడే ఎవరెవరో అడ్వాన్సులిచ్చేసి ప్రోమిస్సులు పుచ్చేసుకొన్నారట అంచేత ప్రస్తుతం ఖాళీలులేవట కాని వాళ్లదే అక్కయ్య పాలెంలో ఒక ఇల్లుందిట ఆ ఇంట్లో వున్నతను ట్రాన్స్‌ఫర్ కోసం ప్రయత్నిస్తున్నాడట మరో ఏడెనిమిది నెలల్లో ఖాళీ అవచ్చేమో అంచేత మీక్కాని కావాలంటే చెప్పండి అడ్వాన్సిప్పుడు తీసుకొంటారేమో అడుగుతాను' అన్నాడు శంకర్రావు

ఇంటినుంచి మళ్లీ బయలుదేరి సూపర్ బజార్ వేపువచ్చాడు మూర్తి డాల్డావచ్చింది

"బాగా వుందా ?"

"లేదండి" అన్నాడు చేతిలోవున్న ఖాళీటేనె డబ్బా చూసుకొంటూ

ఇంటికెళ్లి బాగా తెచ్చేసరికి "డాల్డా నో స్టాక్" స్వాగతం పలికింది

ఇంటికొచ్చి డబ్బా గూట్లో పెట్టేసి "తను ఇంక చెయ్యవలసిన పని ఏంటిటా ?" అని ఆలోచించాడు మూర్తి.

"ఆ: బట్టలుతుక్కోవాలి" అనుకొన్నాడు లుంగీ కట్టుకొని పెరట్లో కెళ్లబోతుంటే అతని వదినగారు కేకేసి —

"మూర్తి ఇరవై మూడో తారీఖు మెయిలుకి రిజర్వేషనిస్తున్నారేమో కనుక్కొని ఇస్తే చేయించిరూ " అన్నారు.

మళ్లీ బట్టలేసుకొన్నాడు మూర్తి చావులమదుం దగ్గర ట్వంటీ దిగి స్టేషన్ వైపు నడకసాగించాడు అతనికి ఎడమచేతివైపు నాలుగు నేవల్ ట్రక్కులు, మూడు కార్లు ఆగివున్నాయి వల్లకాటికి తోవలో కూడా నేవల్ వాళ్లు అటూ ఇటూ తిరుగుతున్నారు లోపల నాలుగైదు చితులు మండుతున్నాయి ట్రక్కుల కివతలగా మూడు శవాలతో వాటి బంధువర్గం వున్నారు "ఇక్కడ కూడా ఖాళీలేదు కాబోలు" అనుకున్నాడు మూర్తి

స్టేషన్ చాలా రద్దీగా వుంది రిజర్వేషన్ కౌంటరు దగ్గర బట్టలు నలిగిపోతున్నాయి అంతమంది వూళ్లకి వెళ్లి అక్కడేం చేస్తారో బోధపడలేదు అతనికి కొంతసేపు శ్రమపడిన మీదట "అతనికి కావల్సిన ట్రైన్కి

''అక్కినేనిపై పుస్తకం''

మీకు కావాలా ? అయితే ఈ క్రింది అడ్రసుకు నాలుగు రూపాయలు మనీ యార్డరు చేయండి. వెంటనే మీకు శ్రీ అక్కినేని నట జీవితంపై వ్రాసిన పుస్తకం, ఆయన ఫోటో, అంతేకాదు, గాయక సమ్రాట్ ఘంటసాల ఫోటో కూడా పంపబడును. వి.పి.పి. పద్ధతి లేదు.

వై. కె. మూర్తి,
దాసరివారి వీధి, విజయవాడ—2.



దీర్ఘరోగులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్తప్రయోగం, అంగంచిన్నదై, అవసరకాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు పోస్టు, ద్వారా కూడా వైద్యం చేయబడును. వరిబీజం (బుడ్డ), మూత్ర వ్యాధులు, ఆపరేషన్ లేకుండ. రండి.

డా. దేవర, ఫోన్ 551, మార్వాడి గుడివద్ద, తెనాలి,
బ్రాంచి : 9-డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు—17.



35సం॥ అనుభవం
వరిబీజము బుడ్డలు బీజకుట
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
రాం అండ్ క్రాం ఆసుపత్రి
గౌలిగూడ నియు బస్ డిపో ఎదుట,
రామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆం.ప్ర.
ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 38544



మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
చికిత్సను పొందండి
శస్త్రచికిత్స
అవసరములేదు!
Pensons 2141 TEL


# నో వేకన్సీ

ఖాళీల్లేవని'' చెప్పి ముప్ఫైఅయిదో పేరుగా వెయిటింగ్ లిస్టులో నమోదు చేసుకొన్నారు.

మూర్తి భోజనం పూర్తిచేసి చెయ్యి కడుక్కొనే సరికి రెండున్నరయింది.

''... అన్నట్టు రత్నవత్త నిన్నాక పారిప్పుడు పంపమని కబురు పెట్టిందిరా'' అన్నారు మూర్తి తల్లి.

''... ఏరా ? ఎక్కడా కనుపించటమే మానేసావ్ !...ఏంవిటంత తీరికలేని పని ? ''

పరామర్శో, మందలింపో బోధపడలేదు. తీరా ఎందుకు రమ్మందో కనుక్కొంటే రేషన్ తేవడాని కని తెలిసింది.

''మా యింట సంచులు ఖాళీ లేవు. మీ యింట్లోవి తీసికెళ్లి తీసుకొచ్చి'' పురమాయించింది రత్నవత్త.

సంచులు తీసుకొని బస్టాపులో నిలుచున్నాడు. విజిల్ మీద విజిల్ వేసుకొంటూ మూడు బస్సులు స్టాపులో ఆగకుండానే పారిపోయాయి. అవి మూడూ మహా రద్దీగా వున్నాయి. వెంట్రుకవాసంత పట్టుతో ఫుట్ బోర్డు మీద జనం గబ్బిలాల్లా వేళ్లాడుతున్నారు. ఏ పోలు పక్కనుంచైనా దగ్గరసా వెళ్లిందంటే పదిమందికి తక్కువ కాకుండా పచ్చడయ్యేటంత రద్దీగా వున్నారు.

కోటాకి వెళ్లటానికి రిక్షా శాంక్షన్ లేదు కాబట్టి నడిచే వెళ్లితెచ్చాడు మూర్తి.

''సుందరేశన్ గారిదగ్గర కెళ్లావురా ?'' అని అడిగారు మూర్తి తండ్రి, ఇంట్లోకి అడుగు పెడుతూవుంటే. క్రితం రోజు టైములేదని, ఆ రోజు వెళతానని చెప్పాడు.

''క్షణం తీరికలేదు, కాణీ రాబడి లేదని శాస్త్రం చెప్పినట్టు ఏంవిట్రా నీకంత తీరిక లేనిపని ?'' అని దులిపేసే రాయన.

సుందరేశన్ చాలా మంది ''తెలుగూ'' పీపుల్ కంటేస్వచ్ఛమైనతెలుగుమాట్లాడతారు

''ఇప్పుడేం ఖాళీల్లేవండీ. ఎప్పుడైనా ఒకటి అర ఖాళీవాస్తే చైన్ రియాక్షన్ మీద ప్రమోషనిచ్చి, లోయస్టు పోజిబుల్ కేడర్‌లో అప్పాయింట్ చెయ్యాలి. లేకపోతే యూనియన్ వూరుకోదు... సర్లెండి... అప్లికేషనిచ్చేరు కద! చూద్దాం... ఏమైనా వస్తే కబురు పెడతాను'' అన్నారాయన. మూర్తి ఇటువంటి మాట సాలుగేళ్లు వింటున్నాడు

చాలా నిరాశ కలిగింది మూర్తికి. తన బ్రతుకుమీద తనకే రోత పుట్టింది. ''ఎన్నాళ్లిలా ఈ వయస్సులో మరొకరిమీద ఆధారపడటం ? ఖాళీగా వుండకుండా ఎంత అనుక్షణం పనిచేస్తున్నా గుర్తింపులేదు. ఛీ... ఛీ...ఎందుకొచ్చిన బ్రతుకు ?'' అనుకొన్నాడు.

నడిచి నడిచి బీచి చేరాడు. ఇల్లూ వాకిలీ లేని వాళ్లలాగా చాలా మంది చేరారక్కడ. ఇసుకనిండా జనం. లాన్స్‌లో జనం. బస్ పార్కుల్లో జనం. రోడ్డుమీద జనం. బీచి లోమా కట్టడాలే. సముద్రం లోనికి చొచ్చుకుపోయిన వారధి కనిపిస్తోంది. కొండపైవున్న సముద్రంలోకి ఏవేవో చాలా కట్టేరు. ఇటు పక్క ఆరేడు షిప్పులు వింత వింత వెలుగులతో అక్కడా అక్కడా కనిపిస్తున్నాయి. మొత్తం మీద చూపు పారినంత మేర సముద్రం నిండుగాఖాళీ లేకుండావుంది.

తనందులోకి పోయినా తిరిగి ఒడ్డున పారేస్తుంది, వద్దనుకున్నాడు. ఆశ చెడ్డది. బుర్రనిండా ఖాళీలేని ఆలోచనలతో ఇంటిదారి పట్టాడు మూర్తి. అతని కడుపులో వంది కొక్కులు పరిగెడుతున్నాయ్.

''ఏది ఎలాగున్నా కడుపుమాత్రం దాని టైమయ్యేసరికి ఖాళీ అవకుండా వుండదు కదా !''



'క్రమశిక్షణ ఇలా పెరిగిపోతూ వుంటే—రోగాలు రాకమరేమిటి ?... డాక్టర్లకు కూడా అంతు చిక్కని రోగాలుపుడతాయి!... రాబోయేకాలం అంతా డాక్టర్లదే!' అన్నాడు ఎం.బి., బి.యస్. మూడో సంవత్సరం చదువుతున్న టి. సాయి సూర్య ప్రసాద్.

సినిమాలంటే యిష్టమే! హీరో కృష్ణ సినిమా లంటే ఎక్కువ యిష్టంట !

'కో ఎడ్యుకేషన్ చాలా అవసరం.

ఈనాటి విద్యార్థినీ విద్యార్థులకు చదువుమీద కంటే ఫాషన్‌లమీద మోజు ఎక్కువ అయింది!' అన్నాడు.

'డాక్టర్నై ... ప్రజాసేవచేసి... మంచి డాక్టర్ అనిపించుకోవాలన్నదే ఆశయం' అన్నాడు...

[గీతా ఫీచర్స్.]